307713

భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA
Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA
Regd. H/HD 231

సంపుటం: 78 సంచిక: 37 ** హైదరాబాదు బుధవారం 8-5-91 పుటలు: 6 వెల: 1-50 పైసలు (విమానంద్వారా సర్కార్లకి పది పైసలు అదనం)

Thought for the day
'The secret of success is constancy of purpose'
Disraeli
BAPALAL & CO. JEWELLERS
24/1, Cathedral Road, Madras 600 086. phone 473030
Constantly, our purpose is to serve you.

కాంగ్రెస్ ఎమ్మెల్యే కాల్చివేత

పెనుగొండ ఎం.ఎల్.ఎ.
శ్రీ ఎస్. చెన్నారెడ్డి

ప్రభుత్వానికి పీపుల్స్‌వార్ సవాల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 7: అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన ప్రస్తుతం శాసనసభ్యులు శ్రీ ఎస్. చెన్నారెడ్డిని పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన తీవ్రవాదులు మంగళవారం ఉదయం అయన స్వగ్రామం ధర్మవరంలో కాల్చి చంపివేసినట్లు ఇక్కడికి అందిన సమాచారం బట్టి తెలిసింది.

శాసనసభ్యులు శ్రీ చెన్నారెడ్డి ధర్మవరంలో ఇంటి బయట కూర్చుని పేపరు చదువుతున్న సమయంలో పీపుల్స్‌వార్ గ్రూప్‌కు చెందిన తీవ్రవాదులు ఇద్దరు కానిస్టేబుల్స్, ఒకరు సబ్-ఇన్స్‌పెక్టర్ డ్రెస్‌లో ఉదయం సుమారు ఆరుగంటల సమయంలో అతని నివాసానికి బుల్లెటు మోటార్ సైకిల్‌పై వెళ్లి శాసనసభ్యుని అంగరక్షకులను లైట్ మెషీన్‌గన్‌తో బెదిరించడంతో అంగరక్షకులు తమ తుపాకులను వదిలివేసి పారిపోయారు. అతర్వాత నక్సలైట్లు శ్రీ చెన్నారెడ్డిని తుపాకీతో కాల్చిహత్యచేసి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.

గతంలో శ్రీ చెన్నారెడ్డికి నక్సలైట్ల నుంచి అనేక సార్లు బెదిరింపులుకూడా వచ్చినట్లు తెలిసింది. అతనికి క్షణగా ప్రభుత్వం అధిక సంఖ్యలో అంగరక్షకులను [illegible]ంచింది. ప్రస్తుత ప్రభుత్వం నక్సలైట్ల కార్యకలాపాలను అణచివేసేందుకు కఠినచర్యలు తీసుకుంటున్న తరుణంలో అధికార పార్టీకి చెందిన శాసనసభ్యుల్ని తీవ్రవాదులు కాల్చి చంపడం ప్రభుత్వానికి సవాల్‌గా ఈ సంఘటనను భావిస్తున్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నకాలంలో నక్సలైట్లు తాడిచర్ల మండలాధ్యక్షులు శ్రీ మల్హర రావును హత్యచేసిన తర్వాత ఎంతోమంది రాజకీయ నాయకులను కిడ్నాప్ చేసారుగాని ఇంతవరకు ఎవరిని హత్యచేయలేదు.

ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ ఎన్., జనార్దన్‌రెడ్డి నక్సలైట్లను అణిచివేస్తానంటూ ప్రకటనలు చేస్తున్న సమయంలో శాసనసభ్యుని నక్సలైట్లు కాల్చి చంపడంతో రాజకీయ నాయకులు కలవరం చెందుతున్నారు. ఎన్నికల్లో నక్సలైట్లు ప్రభావం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ప్రజలకు పిలుపుకూడ యిచ్చారు. ప్రభుత్వచర్యలను తిప్పికొట్టేందుకే నక్సలైట్లు శ్రీ చెన్నారెడ్డిని కాల్చి చంపి ప్రభుత్వాన్ని హెచ్చరించే విధంగా అంగరక్షకులను సహితం లొంగతీసుకుని పోలీసులు ఏమి చేయలేదన్న విషయాన్ని వారు ఈ సంఘటనలో రుజువు చేశారు.

ప్రధాని సభపై అంతా సస్పెన్స్!

హన్మకొండ, మే 7:(నవవార్త) వరంగల్ పట్టణానికి ప్రధాని చంద్రశేఖర్ రేపు వస్తున్న సందర్భంగా రెండు రోజుల ముందు హైదరాబాద్‌పట్టణం నుండి పైలట్ అఫీసర్ వచ్చి స్థానిక ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో హెలిప్యాడ్‌నుజిల్లా అధికారులు చూపిస్తే "ఇక్కడ ల్యాండ్ కాను మామునూర్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతా"నని నిక్కచ్చిగా చెప్పినట్లు తెలిసింది.

దాంతో పైలెట్ ఆదేశాలమేరకు అధికారులు మామునూర్ ఏరోడ్రోమ్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని తెలిసింది. హెలిప్యాడ్‌పై ల్యాండ్ అయినట్లయితే కాన్వాయ్ సమస్య బందోబస్తు సమస్య ఉండదని అధికారులు ఆలోచించగా పైలెట్ ఆదేశాలతో అవస్థలు అధికమవుతాయేమోనని అధికారులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. కాగా గత నెల 16వ తేదీన శ్రీ శేఖర్ కార్యక్రమ పర్యవేక్షణకు వచ్చిన పైలెట్ అధికారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో హెలిప్యాడ్ నిర్మాణానికి అంగీకరించారని పోటీలో వున్న సమాజవాది జనతాదళ్ అభ్యర్థి శ్రీ ధర్మారెడ్డి వివరించారు. బహిరంగసభ ఇస్లామియా జూనియర్ కాలేజీ ఆవరణలో జరుగుతుందా లేక ఆర్ట్స్ కళాశాలలో జరుగుతుందా అనేది పార్టీ నాయకులు ఇంకా తేల్చుకోలేక పోతున్నారు.

పోలీసుశిబిరంగామారిన వరంగల్ జిల్లా

500 గ్రామాల్లో నక్సల్స్ ఏరివేత

హన్మకొండ, మే 7(న.వా): వరంగల్‌జిల్లాలో 500 గ్రామాల్ని తీవ్రవాద ప్రాబల్యంగల గ్రామాలుగా గుర్తించి, ఆ గ్రామాలలో ప్రజల్ని పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. వార్ తీవ్రవాదులు ఎన్నికల బహిష్కరణకు పిలుపుఇవ్వడంతోపాటు, దానిని అమలుచేయడానికి గట్టి పట్టుదలతో ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాకరంగా తీసుకున్నట్లు తెలుస్తోంది.

జీపులతో తిరిగి ప్రచారం చేయడం గాని, గోడలమీద నినాదాలు వ్రాయడం గాని, ఇండ్లను పార్టీ కార్యాలయాలకు అద్దెకు ఇవ్వడంకానిచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని వార్ తీవ్రవాదులు హెచ్చరించడంతో పోలీసులు కూడా వారిని ఎదుర్కోవడానికి గట్టి పట్టుదలతో గ్రామాలలో మోహరించారు. పోలీసులు గ్రామాలలో వుండి ప్రజలమీద దాడులుచేస్తూ, వారిని హింసిస్తుండటంతో ప్రజలకు కాంగ్రెస్ అంటే విముఖతపుట్టి, కాంగ్రెస్‌కు ఎదురుగాలులు వీస్తాయని అభ్యర్థులు భయపడుతున్నారు.

జీపులను ఇన్సూర్ చేయించి తరువాతనే గ్రామాలలో తిప్పుతున్నారు. కాంగ్రెస్‌పార్టీకి ప్రచారానికి కార్యకర్తలు కూడా కరువయ్యారని కొన్ని గ్రామాలనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. తీవ్రవాదుల ధాటికి భయపడి కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచారంలో వెనుకంజవేయగా, తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు కొంత చురుకుగా ప్రచారం చేయగలుగుతున్నారు. దీనితో దేశానికే అనుకూలపవనాలు వీచే అవకాశంవుందని భావిస్తున్నారు.

ఇదిలావుండగా పోలింగ్ అధికారులు గ్రామాలకు వెళ్ళడానికి కూడా భయపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు అధికారులు పూర్తి భద్రతకల్పిస్తే వెళ్ళడానికి సుముఖంగా ఉన్నట్లు భావిస్తున్నారు.

కొందరు అభ్యర్థులు పాత తాలూకా కేంద్రాలకు వెళ్ళి కొద్దో, గొప్పో ప్రచారం చేయగలుగుతున్నారు. అయితే వారు ఉదయం 9 గం.లకు వెళ్ళి మధ్యాహ్నం 12 గం.లలోపే తిరిగి పట్టణానికి చేరుకుంటున్నారు. తాలూకా కేంద్రాలలో కూడా వారు ప్రభుత్వ అతిథిగృహాలలోనే ఉండి, కార్యకర్తలను పిలిపించుకొని, వారితో మాట్లాడి పంపిస్తున్నారు.

చేర్యాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వాళ్ళు ఒక ఇంటిని పార్టీ కార్యాలయానికి అద్దెకుతీసుకొని, అట్టహాసంగా ఆ కార్యాలయాన్ని ప్రారంభించారు. అయితే కార్యాలయాన్ని ప్రారంభించిన రాత్రే తీవ్రవాదులు ఇంటి యజమానికి ఫోన్‌చేసి కార్యాలయాన్ని ఖాళీ చేయించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించడంతో తెల్లవారి ఉదయమే వాళ్ళు 'అద్దెవద్దు-ఏమీవద్దు' అని ఆ కార్యాలయాన్ని ఖాళీ చేయించినట్లు తెలిసింది.

స్టేషన్‌ఘనాపురం, జాఫర్‌ఘడ్ మండలాలకు చెందిన సర్పంచులను నాగన్న దళం తీవ్రవాదులు పిలిపించి, పార్టీల ప్రచారం చేయవద్దని, జీపులు వాడవద్దని హెచ్చరించినట్లు తెలిసింది. ఈ సర్పంచులను రాత్రి 8 గంటలకు గుట్టలలోనికి తీసుకుపోయి, తెల్లవారి ఉదయం 4 గంటలకు వదిలివేసినట్లు తెలిసింది.

85తడాఖామళ్లీ చూపిస్తా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: రాష్ట్రంలో 1983 అసెంబ్లీ ఎన్నికలలోను 1985లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో వెల్లువికిన తెలుగుదేశంపార్టీ ప్రభంజనంకంటే ఈసారి జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో అనూహ్యమైన ప్రజాస్పందన వెల్లుబుకుతున్నదని, మళ్ళీ తెలుగుదేశం పార్టీని గెలిపించాలనే భావన ప్రజలలో నెలకొనివుందని నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్టీరామారావు ఈరోజు ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఏర్పాటుచేసిన "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో మాట్లాడుతూ గత 8 రోజులపాటు రాష్ట్రంలో పలుప్రాంతాలలో తాను జరిపిన పర్యటనలో గత లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీని పోగొట్టుకున్నామనే భావన అన్నివర్గాల ప్రజలలో ఉన్నదని, తెలుగుదేశంపార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలనే ఉత్సాహం సర్వత్రా వినపడుతున్నదని అన్నారు.

గత 14నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని విస్మరించి అవినీతి కుంభకోణాలలో ఇరుక్కుపోయిందనే వాస్తవాలను ప్రజలు గుర్తించారని ఆయన అన్నారు.

ఈసారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలలో సామాజికన్యాయం సమస్య ప్రాతిపదికగా నేషనల్ ఫ్రంట్ ప్రజల ముందుకు వెళుతున్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఎన్టీరామారావు చెప్పారు.

రాష్ట్రంలో అవినీతి కుంభకోణాలు పెచ్చుపెరిగి పోయాయని 'ప్రపంచ బ్యాంకు శ్రీరాంసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల పనులకు ఇస్తున్న నిధుల టెండర్లలో అక్రమాలు జరిగాయని శాసనసభలో అంగీకరించిన ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్‌రెడ్డి వాటిని రద్దుచేస్తామని హామీఇచ్చి కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకుని వాటిని రద్దుచేయలేదని రాష్ట్రంలో కాంగ్రెస్‌పాలకులు పాల్పడుతున్న అవినీతి కుంభకోణాలను ఆ పార్టీ జాతీయ నాయకుడు శ్రీ రాజీవ్‌గాంధీ పరిశీలిస్తే సముచితంగా ఉంటుందని ఆయన సలహా ఇచ్చారు.

తాను ప్రధాని పదవినిగాని మరొక పదవినిగాని ఆకాంక్షించడం లేదని సాంఘిక సేవకుడిగానే పనిచేస్తున్నానని ఆయన విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నేషనల్‌ఫ్రంట్ అధికారంలోకి వస్తే ప్రధాని ఎవరు అని అడిగిన ప్రశ్నకు అది నిర్ణయించవలసింది పార్లమెంటరీ పార్టీ అని ఆయన అన్నారు.

"రాముడిని రాముడిగాను కృష్ణుడిని కృష్ణుడుగాను ఉండనీయండి రాముడిని రాజకీయాలలోకి లాగవద్దు" అని ఆయన అన్నారు.

అలనాటి రాముడు సెక్యులరిస్టే. ఆ రాముడి పేరు చెప్పుకుంటున్న పార్టీ మాత్రం సెక్యులర్‌పార్టీ కాదని ఆయన అన్నారు.

తాను నటించిన చిత్రాలద్వారా వోట్లు పొందాలనే తాపత్రయం లేదని తాను దేవుడిన్ని మాత్రం కాదని తనలో నిబిడీకృతమైన కళను మాత్రం ప్రజలకు ప్రదర్శిస్తున్నానని తాను నటించిన పౌరాణిక చిత్రాలను గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు శ్రీ ఎన్టీఆర్ సమాధానంగా చెప్పారు.

మతతత్వపార్టీలైన బిజెపితోగాని, ముస్లిస్పార్టీలతోగాని తమ పార్టీకి ఎటువంటి పొత్తు, రహస్య ఒప్పందాలు జరగలేదని, నక్సలైట్లతో కూడా తమ పార్టీకి ఏమీ సంబంధంలేదని, మా పార్టీ విధానాలు మాకు ఉన్నవి అని మరొక ప్రశ్నకు శ్రీ ఎన్టీఆర్ సమాధానంగా చెప్పారు.

దేశంలో అస్థిరత్వపరిస్థితులు నెలకొనడానికి ప్రధానకారణం కాంగ్రెస్‌పార్టీయేనని 14నెలల కాలంలో మళ్ళీ ఎన్నికలు రావడానికి కూడా కాంగ్రెస్‌పార్టీయే కారణమని ఆయన అన్నారు. ఈ ఎన్నికలలో సుస్థిరత అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ సంధించిందని అయితే సుస్థిరత్వం అసలు కాంగ్రెస్‌పార్టీలోనే లేదని పార్టీలోనే లేని సుస్థిరత కాంగ్రెస్ దేశానికి ఏ విధంగా సుస్థిరతను అందిస్తుందని శ్రీ ఎన్టీఆర్ ప్రశ్నించారు.



ఎన్టీఆర్ ధీమా

కాంగ్రెస్‌పాలనలో గల రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఏడాదికి ఇద్దరిని మార్చడం, రాజ్యాంగాన్ని 80సార్లు సవరించడం కేంద్రంలో మంత్రులను ఇష్టం వచ్చినట్లు మార్చడం, కాంగ్రెసేతర రాష్ట్రాలను రాజ్యాంగవిరుద్ధంగా పడగొట్టడం కాంగ్రెస్‌పార్టీ సుస్థిరతా అని ఆయన ప్రశ్నించారు.

పంజాబ్, అస్సాం, కాశ్మీర్ రాష్ట్రాలలో గల అస్థిరత్వ పరిస్థితులకు ఎవరు కారణం ఆ రాష్ట్రాలలో హింసాజ్వాలలకు మారణహోమానికి కారణం ఎవ్వరు అని ఆయన ఉద్వేగంగా ప్రశ్నించారు.

అస్థిరత్వ పరిస్థితులను కల్పించడం అధికార పదవీవ్యామోహాలే తప్ప కాంగ్రెస్‌పార్టీకి దేశంపట్ల జాతిపట్ల ప్రేమలేదని ఆయన అన్నారు

కాంగ్రెస్ వారికి ప్రభుత్వాలను చీల్చి ప్రయోజనం పొందడం అలవాటేనని జనతాదళ్‌ను చీల్చి 50మంది గల చంద్రశేఖర్ వర్గాన్ని భుజాలపై పెట్టుకొని ఏడాదిపాటు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చి 117రోజులపాటు కూలీలుగా పరిగణించి కేంద్రంలో చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని నిలువునా కూల్చారని శ్రీ ఎన్టీఆర్ విమర్శించారు.

కేంద్రంలో నేషనల్‌ఫ్రంట్ మైనార్టీ ప్రభుత్వమేనని అయినప్పటికి సామాజిక న్యాయంకోసం [illegible] టులో కొని [illegible] పెట్టిందని [illegible] చేసి విఫల[illegible]ందని [illegible]

నేషనల్ ఫ్రంట్ [illegible] ర్కొన్న ప్రథమ సమస్య [illegible] గతులకు రిజర్వేషన్లను [illegible] సమాజంలో ఎటువంటి [illegible] ఈ తరగతులకు రిజర్వేషన్లను కల్పి[illegible] కాంగ్రెస్ బిజెపి పార్టీలు వ్యతిరే[illegible] యని పార్లమెంటులో శ్రీ రాజీవ్‌గాంధీ మూడుగంటలసేపు మాట్లాడి బి.సి.ల రిజర్వేషన్లను వ్యతిరేకించారని, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బి.జె.పి. పార్టీల వైఖరులు ఏమిటో నిర్దిష్టంగా ఇప్పటికైనా స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశంలో వెనుకబడిన తరగతులకు రాజకీయపరమైన రిజర్వేషన్లను కల్పించింది తెలుగుదేశంపార్టీ ఒక్కటేనని ఆయన అన్నారు.

వెనుకబడిన తరగతులవారిని పాతిపెట్టడమే కాంగ్రెస్, బి.జె.పి.పార్టీల ధ్యేయమని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వనాయకులు తన నివాసగృహంలో తన టెలిఫోన్లపై నిఘా వేసారని తన వద్దకు వచ్చిన వారిపై కూడా సి.ఐ.డి. నిఘా వున్నదని నాపై నిఘావేయడానికి నేనేమైనా దేశద్రోహినా, లంచగొండినా అని శ్రీ ఎన్టీఆర్ ప్రశ్నించారు.

మైనారిటీలఓట్లపై తికమక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7: రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో ఉన్న మైనారిటీల ఓట్లు ఈసారి ఏటువైపు పడతాయో అర్థంగాక ప్రధాన ప్రత్యర్థులైన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నాయకులు తికమకపడుతున్నారు. ముస్లింల ఓట్లపైనే ఈ రెండు పార్టీల విజయావకాశాలు ఉంటాయనేది నిర్వివాదాంశం. అయితే మజ్లిస్ పార్టీ ఈసారి అనుసరిస్తున్న ఎన్నికల వ్యూహం ఈ రెండు పార్టీల నాయకులకు అంతుబట్టకుండా వారిన్ని అయోమయంలో పడవేసింది. నామినేషన్లు ప్రారంభంకాగానే మజ్లిస్‌పార్టీ పేరు చెప్పకుంటూ అనేక నియోజకవర్గాలలో అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేశారు. దీనితో కాంగ్రెస్ అభ్యర్థులు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని వారు భయపడి మజ్లిస్ పార్టీనేత సలావుద్దీన్ ఒవైసీతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఆ ఒప్పందాల మేరకు మజ్లిస్ పార్టీ అభ్యర్థులకు టిక్కెట్లివ్వకపోవడంతో వారు ఇక తమకు పర్వాలేదని అనుకున్నారు. కాని నామినేషన్ల పర్వం ముగిసిన వెంటనే కాంగ్రెస్ అభ్యర్థులను తాము వ్యతిరేకిస్తామని మజ్లిస్ నాయకులు ప్రకటించడంతో కాంగ్రెస్ అభ్యర్థులు బిత్తరపోయారు. నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ స్థానాలలో ఈ విధంగా జరిగినట్లు తెలియవచ్చింది.

అయితే ఎన్నికల రంగంలో మజ్లిస్ అభ్యర్థులు ఉండకపోతే చాలా ముస్లింల ఓట్లన్నీ కాంగ్రెస్‌కు పడతాయని, తెలుగుదేశంకు పోవని కాంగ్రెస్ అభ్యర్థుల ధీమాను ప్రకటిస్తున్నారు. కాని ముస్లింలు ఎటువైపు వేస్తారో ఖచ్చితంగా ఎవరు అంచనావేయాలేకపోతున్నారు. తెలంగాణాలో ఇంచుమించు అన్ని జిల్లాల్లో ముస్లింలు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు.

వీరంతా మజ్లిస్ ఆదేశాలతో ఢిల్లీ ఇమాం బుఖారీ ఆదేశాలనే పాటించి తెలుగుదేశానికి గాని వామపక్షపార్టీలకుగాని ఓట్లువేస్తారనడానికి ఖచ్చితమైన ప్రాతిపదికలేదు.

హైదరాబాద్‌స్థా[illegible] మజ్లిస్ నాయకుడు ఒవైసీపై తె[illegible]దేశం అభ్యర్థిగా శ్రీ పి. ఇంద్రారెడ్డి పోటీ చేయడం కూడా ఈ గజిబిజికి ఒక కారణం[illegible] చెప్పవచ్చు. అయితే ఒక అవకాశం [illegible] ఉంది. ఒంటిగా పోటీ చే[illegible] నిర్ణయం తీసుకున్న బి.జె.పి. [illegible] కేంద్రీకరించి మునుపెన్నడూ లేనంత ఉధృతంగా ఈసారి రంగంలోకి దిగడంతో, ముస్లింలు తీవ్రమైన ఆలోచనలో పడ్డారు. ఇందువల్ల బి.జె.పి.ని ఓడించేందుకు గెలుపు అవకాశాలున్న అభ్యర్థులకు వారు మద్దతు ప్రకటించవచ్చునని అయితే ఫలానా పార్టీ అని పట్టింపులులేకుండా వారు నిర్ణయం తీసుకుంటారని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మండల్, మసీదు సమస్యలతో ఉత్తరభారతాన్ని ఊపివేస్తున్న శ్రీ వి.పి. సింగ్ రాష్ట్రంలో జరిపిన సభలకు ముస్లింలు ఆశించిన సంఖ్యలో రాకపోవడాన్ని కూడా ఇందుకు నిదర్శనంగా పేర్కొంటున్నారు.

సంక్షోభం సృష్టికర్త సింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 7: దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభానికి జనతాదళ్ నాయకుడు, మాజీ ప్రధాని శ్రీ వి.పి. సింగ్ కారణమని ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ కె.కేశవరావు ఆరోపించారు. దేశం గురించి, దేశ భవితవ్యం గురించి మాట్లాడే హక్కు శ్రీ వి.పి. సింగ్‌కు లేదని శ్రీ కేశవరావు మంగళవారం మధ్యాహ్నం ఇక్కడ గాంధీభవన్‌లో విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఎన్నికలమహమ్మారికి 75 మంది మృతి

న్యూఢిల్లీ, మే 7: లోక్‌సభ ఎన్నికలు యిక రెండు [illegible] జరుగనుండగా వివిధ రాష్ట్రాలలో సందర్భంగా జరిగిన అల్లర్లలో ప్పుడే 75మంది చనిపోయారు.

బీహారు, పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లో అల్లర్లు బాగా జరిగాయి. ముందుగా హించినట్లే బీహారులో ఎన్నికల ప్రకటన వెలువడినప్పటినుండి అల్లర్లు విపరీతంగా పెరిగాయి. ఆ రాష్ట్రంలో దాదాపు 50 మంది, ఎక్కువ మంది రాజకీయ పార్టీల కార్యకర్తలు, యింతవరకు చనిపోయారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఘర్షణలలో, ఎన్నికలకు సంబంధించిన యితర సంఘటనలలో 16 మంది చనిపోయారు. ఈనెల 20 వ తేదీలోగా ఈ అల్లర్లు యింకా విస్తృతంగా వ్యాపించవచ్చునని ఎన్నికల పరిశీలకులు భయపడుతున్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని ఘాజియాపూర్ జిల్లా మొహమ్మదాబాద్ నియోజకవర్గంలో ముగ్గురు సి.పి.ఎం. కార్యకర్తలను చంపివేశారు. పోతే గోరఖ్‌పూర్ జిల్లాలో ఒక డిప్యూటీ బ్లాక్ ప్రముఖును కాల్చి చంపారు.

భారీ ఎత్తున జరుగుతున్న అల్లర్ల పట్ల ఎన్నికల సంఘం తన ఆందోళనను వెల్లడించింది. పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన రాష్ట్రాలుగా బీహారు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలను, గుజరాత్‌ను వర్గీకరించింది. ఎన్నికల రంగంపై నిఘావుంచుటకు 260 మందికిపైగా పరిశీలకులను ఎన్నికల సంఘం నియమించింది. ఒక్క బీహారులోనే 27 మంది కేంద్ర పరిశీలకులను నియమించింది.

పార్టీల కార్యకర్తల మధ్య, మతపరమైన ఘర్షణలు జరుగనున్న 70-80లోక్‌సభ నియోజకవర్గాల జాబితాను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. మొత్తం 00 పార్లమెంటరీ నియోజకవర్గాలను క్షణాన అయినా "భగ్గు" మనేవిగా గుర్తించింది.

మొత్తం 640 కంపెనీల కేంద్ర పారామిలటరీ దళాలను అన్ని రాష్ట్రాలలో నియమిస్తున్నట్లు, వీటిలో యు.పి.లో 27, బీహారులో 112, పశ్చిమ బెంగాల్‌లో 85, ఆంధ్రప్రదేశ్‌లో 53 కంపెనీల పారా మిలటరీ దళాలను నియమిస్తున్నట్లు దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్.కె. భార్గవ తెలియజేశారు.

సంగ్రూర్, ధిర్బా నియోజకవర్గాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థివి, మోహా, భాగ్‌వ్రణ నియోజకవర్గాలనుండి పోటీ చేస్తున్న మాజీ రాష్ట్ర మంత్రి అయిన అకాలీ దళ్ అభ్యర్థిని కాల్చి చంపినందున ఆ నాలుగు నియోజకవర్గాలలో ఎన్నికలు నిలిపివేయబడినవి

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతంలో అల్లర్లు ఎక్కువ అవుతున్నట్లు, పోలింగ్ రోజున వోట్లు వేయడానికి ~~రాకుండా~~ చేసేందుకు నక్సలైట్లు ప్రజలను భయపెట్టవచ్చునని వార్తలందాయి.

బీహారులో పరిస్థితి ఆందోళన కరంగా వున్న దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం అక్కడ న్యాయంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేట్లు చూచేందుకు చర్యలు తీసుకొనకపోతే తాను జోక్యం చేసుకోవలసివస్తుందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది కూడా. ఎన్నికలు ప్రకటించినప్పటి నుండి మాజీ మంత్రి, ఎం.పి. అయిన శ్రీ నాగిన రితో సహా రాజకీయ కార్యకర్తలు, నాయకులు చాలా మందిని హత్య చేయడం జరిగింది. మామూలుగా ప్రశాంతంగావున్న ప్రాంతాలు కూడా అల్లర్లు, దౌర్జన్యాలతో దద్దరిల్లి పోతున్నాయి.

గత కొద్దివారాలుగా చంపరాన్‌లో కిడ్నాప్‌లు ఎక్కువయ్యాయి. సహర్సాలో పెద్ద ఎత్తున దహనకాండ జరిగింది. నలందాలో పెద్ద ఎత్తున తుపాకులు వ్యాపారం సాగుతోంది. ఎన్నికల గోదాలో నేరస్థులు దిగారు. బీహార్ షరీప్, గోపాల్ గంజ్, సివాక్, భగల్‌పూర్‌లలో దొంగతుపాకులు తయారు చేసే కార్ఖానాలు పట్టుకున్నారు.

ఇటీవల జరిగిన ఘర్షణలలో సమాజ్‌వాది జనతాపార్టీకి చెందిన 5 మంది కార్యకర్తలను చంపివేశారు. కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ ఠాకూర్ ప్రసాద్ సింగ్‌ను ముజఫర్‌పూర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు, మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ సూరజ్ నారాయణశర్మ శవం అర్రా సమీపంలోని రైలు మార్గం ప్రక్కన కనపడింది.

పోతే జె.ఎం.ఎం. ప్రధాన కార్యదర్శి శ్రీ శైలేంద్రు మహతోపై చైబసాలోను, జనతాదళ్ శాసనసభ్యుడు శ్రీ సురేంద్ర యాదవ్‌పైన, సమాజవాది జనతాపార్టీ మాజీ ఎం.పి. శ్రీ ధనరాజ్ సింగ్‌పైన హత్యాప్రయత్నాలు జరిగాయి. ఇటీవలే బి.జె.పి నాయకుడు శ్రీ ఎల్. కె. అద్వానీపైన పార్టీ అభ్యర్థి శ్రీ మృత్యుంజయ నారాయణ్ మిశ్రాపైన, మంజు ప్రసాద్ పైన దాడులు జరిగాయి. బెట్టియాల్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్‌పైన, దార్బంగ్ సమీపంలో శ్రీ హుకుందేవ్‌నారాయణ్‌యాదవ్‌పైన దాడులు జరిగాయి.

9నుంచి మళ్ళీ వరంగల్ ఆర్టీసీ సమ్మె

హన్మకొండ, మే 7: సమస్యల పరిష్కారం కోసం వరంగల్ డివిజన్ రోడ్డు రవాణా సంస్థ కార్మికులు ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె చేయడానికి నిర్ణయించుకున్నారు. ఈ సమ్మెను ద్వితీయ స్థాయి ట్రావెలింగ్ ఇన్స్‌పెక్టర్ల వరకూ చేయాలని నిర్ణయించారు.

గత ఏడాది ఆగస్టు నెలలో సమ్మె చేసిన సమయంలో 28 కోర్కెలను నెరవేర్చగలమని యాజమాన్యం అంగీకరించి కూడా ఆ కోర్కెలను నెరవేర్చనందుకు తిరిగి సమ్మె చేయవలసి వస్తున్నదని కార్మికనేతలు వెల్లడించారు. ఆగస్టు నెలలో చేసిన సమ్మెకాలానికి వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారమై డివిజనల్ మేనేజర్ శ్రీ ఎస్.నాగరాజ్‌తో చర్చలు జరిపినా, ఆ చర్చలు విఫలమైపోయాయని వారు తెలిపారు.

ఈ సమ్మె విషయం చర్చించడానికి కాకతీయ రీజనల్ మేనేజర్ వర[illegible] రావచ్చని, గడువులోగా కోర్కెలు ఆమోదిస్తే సమ్మె విరమణ సాధ్యంకాగలదని కార్మికనేతలు పేర్కొన్నారు. ఈ రీజియన్‌లో ఉన్న కరీంనగర్, ఖమ్మంజిల్లాల డిపోల కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించగలరనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

స్వర్గీయ దామోదరం సంజీవయ్య 19వ వర్ధంతి సందర్భంగా గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

వారం-వర్జ్యం

బుధవారం 8-5-1991

నవమి రా. 8-04, ధనిష్ఠ 10-21, వర్జ్యం: సా. 5-34 మొదలు 7-35 వరకు.